# స్థానిక నాయకత్వంతోనే అభివృద్ధి సాధ్యం..

## ఆలయాల్లో కార్తిక శోభ


గురుమూర్తినగర్ శివాలయంలో భక్తుల పూజలు

జగద్గిరిగుట్ట,నవంబర్ 27: కార్తిక మాసం నేపథ్యంలో జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్‌లోని ఆలయాలు భక్తులతో శోభాయమానంగా మారాయి. గురుమూర్తినగర్‌లో దీపాలంకరణ, జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్‌లో లింగాకృతిలో పూల అలంకరణ ఆకర్షణగా నిలిచాయి.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కుత్బుల్లాపూర్,నవంబర్27: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం ప్రాంతానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ సోమవారం సాయంత్రం సమయంలో దూలపల్లికి తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ప్రభుత్వ పాఠశాల సమీపంలో ట్రక్ వాహనదారుడు నిర్లక్ష్యంగా అతివేగంతో దూసుకొచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో యూసుఫ్ కిందపడగ తన కాలుపై నుంచి ట్రక్ టైరు వెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీలో చేరికలు



అమలు చేయలేని గ్యారెంటీలతో మభ్యపెట్టాలని చూసేవారికి కుత్బుల్లాపూర్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఇబ్రహీం సమక్షంలో రుడా మిస్త్రీ ప్రాంతానికి చెందిన 50మంది సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, మన్నెరాజు, సాజిద్‌ఖాన్, రంగారావు, అబ్దుల్‌ఖాదర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

– జీడిమెట్ల,నవంబర్ 27

- ఢిల్లీ నేతలతో ఇబ్బందులు తప్పవు..
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్


కుత్బుల్లాపూర్ డివిజన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో విజయ సంకేతం చూపుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్,నవంబర్27: మనప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే ఇక్కడే ఉండే నాయకులే కావాలి గాని ఎక్కడో ఢిల్లీలో ఉండే నాయకుల కింద పనిచేసే నేతల వల్ల ఎలా అవుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, ఇంద్రసింగ్‌నగర్, వాణినగర్, ఎల్లమ్మటెంపుల్ రోడ్డు, కాకతీయనగర్, మల్లికార్జున నగర్, చెరుకుపల్లి కాలనీ, అంబేద్కర్‌నగర్, రామకృష్ణనగర్, సంజీవయ్యనగర్, వాజ్‌పేయినగర్, దత్తాత్రేయనగర్‌లల్లో సోమవారం స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం బస్తీలు, కాలనీల్లో మెరుగైన మౌళికవసతులను కల్పించందన్నారు. దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపిందన్నారు. కుత్బుల్లాపూర్. గాజులరామారం జంట సర్కిల్ల పరిధిలో రూ.222కోట్ల పైచిలుకు నిధులతో 6తాగునీటి రిజర్వాయర్లు నిర్మించామన్నారు. ఒకప్పుడు కాలాలకు అతీతంగా మహిళలు తాగునీటి కోసం యుద్ధాలు చేయాల్సి వచ్చేదని, కాని మిషన్ భగీరథతో ఇంటింటికి సరిపడా తాగునీటి కేసీఆర్ ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమపథకాలు అందజేశాయన్నారు. స్థానికంగా ఉంటే బీఆర్ఎస్ పార్టీనే ప్రజాసమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఎక్కడో ఢిల్లీలో ఉండే రిమోట్‌కంట్రోల్ చేతిలో పనిచేసే నాయకులతో మన సమస్యలు ఎలా పరిష్కారమవుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగాలన్నా.. సంక్షేమపథకాలు నిర్విరామంగా కొనసాగాలన్న బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలల్లో కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు.

**● కొడుకుతో కలిసి ఎన్నికల ప్రచారం..**

జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేట్, ఓమ్‌బుక్స్ అపార్ట్‌మెంట్స్, రామరాజునగర్, జీడిమెట్ల విలేజ్, కుత్బుల్లాపూర్, జయరాంనగర్, అయోధ్యనగర్, వినాయకనగర్, కృష్ణకుంజ్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే వివేకానంద్ తన కొడుకు కేపీ.విధాత్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోట్లాది రూపాయల నిధులతో జీడిమెట్ల డివిజన్‌లో వసతులు కల్పించానన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా ప్రచారంలో కేపీ.విధాత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**● సర్వజన హితం..బీఆర్ఎస్ అభిమతం..**

రాష్ట్రంలోని అన్నివర్గాలకు చెందిన ప్రజల మంచిని కోరే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సుభాశ్‌నగర్ డివిజన్, అపురూపకాలనీలోని ఫారెస్ట్‌బ్లాక్ పార్కువద్ద శ్రీ గాయత్రి బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేసిన కార్తీక మాసం వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. రాష్ట్రంలోని సర్వజనుల హితమే సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అభిమతమన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ను అఖండమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణసేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెన్నెంపల్లి జగన్మోహనశర్మ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లి శ్రీనివాస్, సూరారం డివిజన్ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్‌మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, శ్రీగాయత్రి బ్రాహ్మణసేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ వనభోజన సమ్మేళనంలో పాల్గొని ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


జీడిమెట్ల డివిజన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

# ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ప్రచారం..

దుండిగల్,నవంబర్27: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పనిచేసే సమర్థనేత కేపీ.వివేకానంద్‌ను మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పలువురు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ఆ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు గల్లీగల్లీని చుడుతూ ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీల నేతలు ఇంటింటికి తిరిగి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

దుండిగల్ మున్సిపాలిటీ, 7వ వార్డు పరిధి, డీ.పోచంపల్లికి చెందిన బీజేపీ నాయకులు కర్రోల్ల పద్మారావు తన అనుచరులతో కలిసి సోమవారం నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శంభీపూర్‌కృష్ణ వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందనే నమ్మకంతో ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలోకౌన్సిలర్లు మాదాసువెంకటేశ్, మహేందర్ యాదవ్, భరత్‌కుమార్, శంకర్ నాయక్‌తో పాటు దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి కొల్పూరి మల్లేశ్‌ముదిరాజు, 7వ వార్డు అధ్యక్షులు సుదర్శన్, రవిందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు


తన తండ్రి కేపీ.వివేకానంద్‌కు మద్దతుగా కుత్బుల్లాపూర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కేపీ.విధాత్


నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని కేఎస్ఆర్ కాలనీ, కేటీఆర్ కాలనీ వాకర్స్‌ను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, నిజాంపేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్


జగద్గిరిగుట్టలో ఇంటింటి ప్రచారం చేస్తున్న డివిజన్ కార్పొరేటర్ జగన్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్


మల్లంపేట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ


నిజాంపేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్